GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టి-మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

సంపుటి : 7 | సంచిక : 355 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 04.07.2025 | పేజీలు : 3

## మావాళ్లు ఎక్కడున్నారో చెప్పండి

- సిగాచీ వద్ద కుటుంబసభ్యుల ఆందోళన



**టి మీడియా, జూలై 3, హైదరాబాద్ బ్యూరో:** 'తమ వాళ్లు ఎక్కడున్నారో చెప్పాలంటూ' సిగాచీ పేలుడు బాధిత కుటుంబ సభ్యులు పరిశ్రమ ముందు ఆందోళనకు దిగారు. నాలుగు రోజులు కావోస్తున్నా తమ కుటుంబ సభ్యుల జాడ చెప్పడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్యాకింగ్ విభాగంలో పనిచేస్తున్న జస్టిన్? వివరాలు చెప్పాలంటూ తన తండ్రి రామదాసు కన్నీరు పెట్టుకున్నారుప్రమాదం జరిగే రెండు రోజుల ముందే ఆయన పరిశ్రమలో పనికి చేరాడని తెలిపారు. ఇంకా తన కుమారుడికి సంబంధించిన ఏ విషయం చెప్పడం లేదంటూ కన్నీటి పర్యంతమయ్యాడు. జస్టిన్ వివరాలు చెప్పాలని అక్కడున్న వారిని వేడుకున్నారు. ఈ క్రమంలో తండ్రి రామదాసు రాయి తీసుకుని తలపై కొట్టుకున్నారు. తీవ్రగాయం కావడంతో వైద్యులు చికిత్స అందించారు. బాధితుల ఆందోళన కారణంగా పోలీసులు ఘటనాస్థలి నుంచి మీడియాను పంపించేశారు.

## శ్రీశైలం ప్రాజెక్టుకు జలకళ

- కొనసాగుతున్న వరద ప్రవాహం



**టి మీడియా, జూలై 3, శ్రీశైలం :** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ క్రమంలో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పొటెత్తుతోంది. జూరాల ప్రాజెక్టు నుంచి 68,169 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం ఔట్‌ఫ్లో 63,150 క్యూసెక్కులుగా ఉంది. ఈ నేపథ్యంలో ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 27,835 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 875.60 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 166.31 టీఎంసీలుగా ఉంది పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. స్పిల్?వే వద్ద నీటిమట్టం ఎగువన 27.230 మీటర్లు కాగా దిగువన 18 మీటర్లకు చేరింది. 48 గేట్ల నుంచి 1,13,436 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మరోవైపు ప్రాజెక్టులో భారీ వాహనాల రాకపోకల కోసం 902 కొండ సమీపంలో ఏర్పాటు చేసిన రహదారి నీట మునిగింది. ఇప్పటివరకు పోలవరం గూటాల గ్రామాల మధ్యలో కనిపించిన ఇసుక తిన్నెలు క్రమేపి నీట మునుగుతున్నాయి. అదేవిధంగా బుట్టాయిగూడెం మండలం అలివేరి వద్ద గుబ్బల మంగమ్మ జల్లారు జలాశయంలోకి ఎగుప్రాంతాల్లోని వర్షపు నీరు వచ్చి చేరుతోంది.

## పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహకాలు

### -ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి








**టీ మీడియా, జూన్ 3,హైదరాబాద్ బ్యూరో :**తెలంగాణలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడానికి ఆయా పరిశ్రమలకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా లాభదాయకంగా ఉండేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి అన్నారు. మహేశ్వరం జనరల్ పార్క్‌లో మలబార్ గ్రూపు స్థాపించిన జెమ్స్ అండ్ జ్యువెల్లరీ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పారిశ్రామిక రంగం అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలకుపిలుపునిచ్చారు. తెలంగాణను అభివృద్ధిపథంలో నడిపించడం, రంగాలవారిగా పరిశ్రమలు రాణించడానికి సహకరించడంలో ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి తెలంగాణలో గత ప్రభుత్వాల నుంచే సానుకూల విధానాలు అమలులో ఉన్నాయని, వాటిని మరింత మెరుగైన విధానంలో తమ ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌ను ఒక వ్యాపార నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. మహేశ్వరం ప్రాంతంలో నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచానికి అందించబోతున్నాం. 30 వేల ఎకరాల్లో ప్రపంచంలోనే అధునాతన నగరాన్ని నిర్మించబోతున్నాం. ప్రపంచ దేశాలతో పోటీ పడే నైపుణ్యం ఇక్కడి యువతలో ఉంది. హైదరాబాద్ ప్రపంచంతో పోటీ పడగలదు. అందుకే ముంబయ్, బెంగుళూరు చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచ అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడాలని లక్ష్యంగా నిర్దేశించాం. రాబోవు వందేళ్ల వరకు రాష్ట్రానికి ఏమవసరమో భవిష్యత్ ప్రణాళికలతో రూపొందిస్తున్న తెంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను వచ్చే డిసెంబర్ 9 న ఆవిష్కరిస్తాం. అధునాతన భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలపై సింగపూర్, ఇతర దేశాల కన్సల్టెంట్లు నిరంతరం పని చేస్తున్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో తెలంగాణ దేశంలోనే లెజెండ్‌గా నిలిచింది. దేశంలో 35 శాతం బల్క్ డ్రగ్ హైదరాబాద్ నుంచే ఉత్పత్తి అవుతోంది. ఇలాంటి ప్రాంతం నుంచి మలబార్ బంగారం యూనిట్ ప్రారంభించడంతో ఇక బంగారంలోనూ తెలంగాణ ప్రసిద్ధి చెందుతుంది. బంగారంవ్యాపారం మంచిపేరున్న మలబార్గ్రోల్డన యూనిట్‌ను తెలంగాణలో ప్రారంభించడం సంతోషకరపరిణామం. సరైన ప్రాంతంలో, సరైనరాష్ట్రంలో మలబార్గ్రోల్డన యూనిట్‌ను ప్రారంభించింది.." అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ యూనిట్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ , మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహమ్మద్ గారు, వైస్ చైర్మన్ అబ్దుల్ సలాంతో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారత్‌లో 2,500 రాజకీయ పార్టీలు

- ఘనా పార్లమెంటులో ప్రధాని మోదీ



**టీ మీడియా, జులై 3,ఢిల్లీ బ్యూరో :** భారత్ బలంగా ఉంటే మరింత స్థిరమైన, సంపన్నమైన ప్రపంచానికి దోహదపడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఘనా పర్యటనలో భాగంగా ఆ దేశ పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. భారత్‌లో 2500 రాజకీయ పార్టీలు ఉన్నాయని మోదీ చెప్పగానే పార్లమెంట్‌లోని సభ్యులంతా ఆశ్చర్యంతో నవ్వులు చిందించారు.మళ్లీ చెబుతున్నా అంటూ భారత్?లో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయని అన్నారు. నిజమైన ప్రజాస్వామ్యం చర్చను ప్రోత్సహిస్తుందని, అది ప్రజలను ఏకం చేస్తుందని పేర్కొన్నారు. అలాగే గౌరవానికి మద్దతు ఇస్తుందని, మానవ హక్కులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. 'ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ కాదు. అది మా ప్రాథమిక విలువల్లో ఒక భాగం. వివిధ రాష్ట్రాలను 20 విభిన్న పార్టీలు పాలిస్తున్నాయి. 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయి. భారత్?కు వచ్చిన వారందరినీ మా దేశ ప్రజలు ఆత్మీయంగా స్వాగతించడానికి అదే కారణం. ఇదే స్ఫూర్తి వల్లే భారతీయులు ఎక్కడికి వెళ్లినా సులభంగా కలిసిపోతారు'అని ప్రధాని మోదీ చెప్పారు. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత ఘనా పార్లమెంటే స్పీకర్ అల్బన్ కింగ్స్?ఫోర్డ్ సుమనా బాగ్బిన్ కూడా మోదీ చెప్పిన 2,500 రాజకీయ పార్టీలు అనే పదాన్ని రిపీట్ చేశారు. మోదీతో సహా పార్లమెంట్?లో ఉన్న అందరూ మళ్లీ నవ్వారు.

**భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ....**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ప్రపంచానికి బలమైన స్తంభంలాంటిదని మోదీ చెప్పారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ పాలనలో విశ్వసనీయమైన, ప్రభావవంతమైన సంస్కరణల కోసం పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవం, గ్లోబల్ సౌత్ ఎదుగుదల, మారుతున్న జనాభా, ప్రపంచ వేగం ,స్థాయికి దోహదం చేస్తున్నాయని చెప్పారు. స్థిరమైన రాజకీయ వ్యవస్థ, మంచి పాలన కారణంగా త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ప్రజలు శాంతి, భద్రత, అభివృద్ధిపై తమ విశ్వాసాన్ని తిరిగి ఉంచారని పేర్కొన్నారు. గత ఏడాది వరుసగా మూడోసారి ఒకే ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకున్నారని తెలిపారు.రెండురోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీని 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డుతో ఆ దేశం సత్కరించింది. రాజధాని అక్రాలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రమానీ, ప్రధాని మోదీకి ఈ అవార్డును అందజేశారు. అనంతరం మోదీ మాట్లాడుతూ, 140 కోట్ల మంది భారతీయుల తరఫున ఈ అవార్డును స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఘనా తర్వాత గురువారం ట్రినిడాడ్ అండ్ టొబాగోకు వెళ్లారు. ఆ తర్వాత అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లోనూ పర్యటించనున్నారు.

## యశోద ఆసుపత్రిలో కేసీఆర్‌కు వైద్య పరీక్షలు



**టీ మీడియా, జూన్ 3, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఇవాళ యశోద ఆసుపత్రికి వెళ్లారు. ఆయన వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చారు. కేసీఆర్ వెంట ఆయన సతీమణి శోభ, కుమారుడు కేటీఆర్ వచ్చారు. ఆ పార్టీనేతలు హరీశ్‌రావు, సంతోష్ కుమార్ కూడా వెళ్లారు. కేసీఆర్‌కు యశోద ఆసుపత్రి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం కేసీఆర్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. కాగా అప్పుడు జనరల్ చెకప్‌లో భాగంగానే ఆసుపత్రిని సందర్శించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖర్ రావు ఆరోగ్య పరిస్థితి గురించి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులు, అధికారులతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. శ్రీ చంద్రశేఖర్ రావు గారు త్వరగా కోలుకోవాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షించారు.

## సిగాచీ ఘటన విచారణ ప్రారంభం

- నెల రోజుల్లో నివేదిక



**టీ మీడియా, జూన్ 3,హైదరాబాద్ బ్యూరో :** పాశమైలారం సిగాచీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంపై అధ్యయనం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ బృందం పరిశ్రమను పరిశీలించింది. అగ్ని ప్రమాదం జరిగిన తీరుపై అధ్యయనం చేస్తోంది. కార్మికుల భద్రతకు యాజమాన్యం నిబంధనలు పాటించిందా? లేదా? అనే అంశంపై విచారణ నిపుణుల కమిటీ బృందం చేపట్టింది. నెల రోజుల్లో పాశమైలారం సిగాచీ పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది.**భవిష్యత్తులో ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా :** రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీకి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ఎమెరిటస్ శాస్త్రవేత్త డాక్టర్ బి.వెంకటేశ్వరరావు ఛైర్మన్‌గా, ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ టి.ప్రతాప్‌కుమార్, చెన్నైలోని సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ సూర్య నారాయణ, పుణెలోని నేషనల్ కెమికల్ ల్యాబ్ భద్రతాధికారి డాక్టర్ సంతోష్ గుగే సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ప్రమాదంపై సమగ్ర విచారణ చేయడంతో పాటు భవిష్యత్తులో ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అవసరం అయిన సూచనలు, విధివిధానాలతో నివేదిక రూపొందించనుంది.రాష్ట్ర ప్రభుత్వ కమిటీ విచారణ నివేదిక కోసం ఎదురు చూస్తున్నాం : పాశమైలారం దుర్ఘటనలో మృతి చెందిన వారికి రూ.1 కోటి పరిహారం ఇస్తామని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్? కుమార్ ఇప్పటికే ప్రకటనను విడుదల చేశారు. గాయపడినవారికి పూర్తి వైద్య సాయం, తమ కుటుంబాలకు అన్ని విధాల మద్దతు అందిస్తామని సిగాచీ యాజమాన్యం తెలిపింది. ఇప్పటివరకు 38 మంది ఈ ఘటనలో చనిపోయారు. ప్రమాదానికి రియాక్టర్? పేలుడు కారణం కాదని సిగాచీ వివరణ ఇచ్చింది. అసలైన నిజాలు తెలియాలంటే రాష్ట్ర ప్రభుత్వ కమిటీ విచారణ నివేదిక కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొంది. మూడు నెలల వరకూ ప్లాంట్‌లో కార్యకలాపాలు నిలిపివేస్తున్నామని తెలిపారు. ఈ ప్రమాదంపై స్టాక్? మార్కెట్లకు లేఖ రాసినట్లు కంపెనీ సెక్రటరీ వెల్లడించారు.

## జులై 21 నుంచి వర్షాకాల సమావేశాలు

- పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు



**టి మీడియా, జూలై 3,ఢిల్లీ బ్యూరో :** పార్లమెంటు వర్షాకాల సమావేశాల జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. ఈ ప్రతిపాదినకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృష్ట్యా ఆగస్టు 13,14 తేదీల్లో సమావేశాలు ఉండవు అని రిజిజు తెలిపారు.ముందుగా ఈ సమావేశాలు ఆగస్టు 12తో ముగియనున్నట్లు పేర్కొన్నారు. కానీ ఇప్పుడు మరో వారం రోజుల పాటు పొడిగించారు. ప్రభుత్వం ముఖ్యమైన బిల్లులను ప్రవేశపెట్టేందుకు యోచిస్తోంది. అందులో అణుశక్తి రంగంలో ప్రైవేటు సెక్టర్? ప్రవేశాన్ని అనుమతించే చట్టాలు ఉన్నాయి. సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్, అటామిక్ ఎనర్జీ చట్టంలో సవరణలు చేయాలని అనుకుంటోంది. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ప్రకటనను అమలు చేయడానికే ఈ వారం రోజుల వ్యవధిని పొడిగించినట్లు తెలుస్తోంది.

**విపక్షాలు డిమాండ్స్ ఇవే :** పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్?పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యపై స్పష్టత ఇవ్వాలని కోరాయి. ట్రంప్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణను కూడా తెలపాలని పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలోనే వర్షాకాల సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉంది.అయితే 2025లో జనవరి 31వ తేదీ- ఏప్రిల్ 4వ తేదీ మధ్యలో రెండు దశల్లో బడ్జెట్ సమావేశాలు జరిగాయి. అప్పుడే ఉభయసభల్లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమెదం పొందింది. ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదంతో బిల్లుగా మారింది. ఏప్రిల్ 8వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది

3 ఎయిర్‌ఫోర్స్ రన్‌వే విక్రయం
తల్లీకొడుకుల ఘరానా మోసం!

3 పైరసీ వల్ల రూ.3700 కోట్ల నష్టం
అంతా ఆ ఒక్కడి వల్లే

2 క్లోక్‌రూంలో భక్తుల బ్యాగుల చోరీ

# ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక

- అనుమతులు తీసుకుని డబ్బులకు సరఫరా



**టి మీడియా, జూలై 3, ధన్వాడ :**
పేరుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా కానీ చేసేదంతా అక్రమ రవాణా. అనుమతులు కూడా అలాగే తీసుకుంటారు. క్షేత్రస్థాయిలో మాత్రం ఇదంతా కాసుల వేట. గత పది రోజులుగా మహబూబ్?నగర్ జిల్లా ధన్వాడ మండలం గోటూర్? గ్రామ శివారులోని కోయిల్?సాగర్? వాగు దీనికి వేదిక అవుతోంది. స్థానికంగా ఉన్న కొందరు రెవెన్యూ అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అనుమతులు తీసుకుంటున్నారు. రోజుకు 4 ట్రాక్టర్లకు అనుమతులు పొందుతూ 20కిపైగా ట్రాక్టర్లను పెట్టి పొక్లయిన్ ద్వారా చీకటిపడే వరకు ఇసుకను తోడేస్తున్నారు. రెవెన్యూ అధికారుల అనుమతుల ప్రకారం రోజుకు 20 ట్రాక్టర్ల ఇసుకను మాత్రమే తరలించాలి. కానీ 200 ట్రిప్పులు తరలిస్తున్నారు. ట్రాక్టర్‌దారులు ఇందిరమ్మ లబ్ధిదారులకు ఒక ట్రిప్పు ఇసుకు పంపిణీ చేస్తే, బయట వ్యక్తులకు 10 ట్రిప్పులు అమ్ముకుంటున్నారు. కిష్టాపూర్ గ్రామానికి, గిరిజన తండాలకు అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కొక్క ట్రిప్పునకు రూ.4 వేల నుంచి రూ.5 వేలు తీసుకుంటున్నారు.అనుమతులు ఇవ్వడం వరకే తమ బాధ్యత అన్న విధంగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇచ్చిన అనుమతులకు మేర ఇసుకను తరలిస్తున్నారా? లేదా? అనే విషయాలను గాలికి వదిలేస్తున్నారు. అనుమతులు ఇచ్చిన సమాచారం పంచాయతీ కార్యదర్శి వద్ద ఉంటుంది. సిబ్బంది ద్వారా అధికారులు పర్యవేక్షణ చేస్తే అక్రమాలకు తావుండదు. ఇటు మండలాధికారులు, అటు గ్రామాధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులకు అడ్డు లేకుండా పోయింది.పరిశీలించి చర్యలు తీసుకుంటాం : ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ల కారణంగా రహదారులు దెబ్బతింటున్నాయి. పొలానికి వెళ్లే రోడ్లతో పాటు ప్రధాన రహదారులు మరమ్మతులకు వస్తున్నాయి. తరలింపులో ట్రాక్టర్ డ్రైవర్లు పోటీ పడుతుండటంతో వాహనాల స్పీడ్‌కు అంతేలేకుండాపోతోంది. ఇది ప్రమాదాలకు కారణమయ్యే అవకాశముండడంతో డ్రైవర్ల కుటుంబాలతో పాటు గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే ఇసుక తరలింపును నిలిపివేయాలని కోరుతున్నారుఈ విషయంపై ధన్వాడ తహసీల్దార్ సింధూజను ప్రశ్నించగా రోజుకు నాలుగు ట్రాక్టర్లు అయిదేసి ట్రిప్పులు మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక తరలించేందుకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. బయటికి తరలిస్తున్న విషయం తన దృష్టికి రాలేదని, పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు

# జులై 19న అఖిలపక్ష సమావేశం

- పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

**టి మీడియా, జూలై 3,ఢిల్లీ బ్యూరో :**



వర్షాకాల పార్లమెంట్ సెషన్? నేపథ్యంలో జులై 19న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజిజు గురువారం ప్రకటించారు. కాగా, పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృష్ట్యా ఆగస్టు 13, 14 తేదీల్లో సమావేశాలు జరగవని కిరణ్? రిజిజు తెలిపారు.

**కీలక బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం**
వాస్తవానికి ముందుగా పార్లమెంట్ సమావేశాలు ఆగస్టు 12తో ముగియనున్నట్లు పేర్కొన్నారు. కానీ ఇప్పుడు మరో వారం రోజుల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ముఖ్యమైన బిల్లులను ప్రవేశపెట్టేందుకు భావిస్తోంది. అందులో అణుశక్తి రంగంలో ప్రైవేటు సెక్టర్? ప్రవేశాన్ని అనుమతించే చట్టాలతో పాటు అటామిక్ ఎనర్జీ చట్టం, సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్?లో సవరణలు చేయాలని యోచిస్తోంది. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ప్రకటనను అమలు చేయడానికే ఈ వారం రోజుల వ్యవధిని పొడిగించినట్లు సమాచారం.

**విపక్షాలు డిమాండ్స్ ఇవే**
పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్?పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని విపక్షాలు అనేక సార్లు డిమాండ్ చేస్తున్నాయి. దీంతోపాటు భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యపై స్పష్టత ఇవ్వాలని కోరాయి. డొనాల్డ్ ట్రంప్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య జరిగిన ఫోన్? సంభాషణను కూడా తెలపాలని పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలోనే వర్షాకాల సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉంది.అంతకుముందు 2025లో జనవరి 31వ తేదీ- ఏప్రిల్ 4వ తేదీ మధ్యలో రెండు దశల్లో బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. అప్పుడే ఉభయసభల్లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమెదం తెలిపారు. ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదంతో చట్టంగా మారి ఏప్రిల్ 8వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. ఆ సమావేశాల్లోనే త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయ బిల్లు 2025 కూడా ఆమోదం తెలిపింది.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

- ఎంపీడీవో శ్రీనివాస్



**టి మీడియా, జూలై 3,పెద్దపల్లి:**
గ్రామాల్లో వానకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లిలోని రైతు వేదికలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ, పంచాయతీ సిబ్బందిచే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రధానంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మురికి కాలువలు, నీటి మడుగుల్లో నీరు నిల్వలు లేకుండా చూడాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమానికి అవసరమైన మొక్కలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఎండీ ఫయాజ్ అలీ, ఏపీవో రమేష్ బాబు, జేఈ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి విద్యార్థులకు రూ.2 లక్షల స్కాలర్‌షిప్

**టి మీడియా, జూలై 3,హైదరాబాద్ బ్యూరో:**




చదువుకోవాలని ఆశ ఉన్నా.. చదువు'కొన'లేని పేదింటి విద్యార్థులకు గుడ్‌న్యూస్.! స్థోమతలేని కారణంగా ఉన్నత చదువులు చదవలేని ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ప్రముఖ బ్యాంకు స్కాలర్‌షిప్ అందిస్తుంది. పేదింటి ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరూ చదువుకు దూరంకాకూడదనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ రంగానికి చెందిన ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు.. ఏకంగా రూ.2 లక్షల వరకు స్కాలర్‌షిప్ సాయం అందిస్తోంది. దేశ వ్యాప్తంగా ఉన్న 24 రాష్ట్రాల్లోని విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌కు పోస్టు గ్రాడ్యుయేట్ చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులు. దరఖాస్తు విధానం, అర్హతలు, ఎంపిక వంటి ఇతర వివరాలు ఈ కింద చెక్ చేసుకోవచ్చు.ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు ఎంబీఏ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 2025కు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు సూచించిన విద్యాసంస్థలో 2025-27 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండేళ్ల ఫుల్‌టైం ఎంబీఏ కోర్సు ఫస్ట్ ఇయర్‌లో అడ్మిషన్ పొంది ఉండాలి. అలాగే విద్యార్థుల కుటుంబ వార్షికాదాయం రూ.6 లక్షలు మించకుండా ఉండాలి. ఇక విద్యార్థుల వయోపరిమితి తప్పనిసరిగా 35 ఏళ్లకు మించకుండా ఉండాలి. ఈ అర్హతలున్న వారు ఎవరైనా ఆన్‌లైన్ విధానంలో జులై 20, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ స్కాలర్‌షిప్‌కు మొత్తం 700 మందిని ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.లక్ష చొప్పున రెండేళ్లకు రూ.2 లక్షల వరకు స్కాలర్‌షిప్ అందిస్తారు. దరఖాస్తులను బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలి. దరఖాస్తు సమయంలో అడ్మిషన్ ఫారమ్, ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీ రిసిప్ట్, ఆదాయ, బర్త్ సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయవల్సి ఉంటుంది.

## గోరింటాకు వేడుకలు


**టీ మీడియా, జులై 3,జగిత్యాల :**



జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో గోరింటాకు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆషాఢ మాసం సందర్భంగా స్త్రీలు గోరింటాకును ధరించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు, సేవికాసమితి సేవా భారతి కార్యకర్తలు ఉత్సాహంగా పాటలు పాడుతూ గోరింటాకు వేడుకల్లో పాల్గొన్నారు. గోరింటాకు ఉత్సవం అనాదిగా వస్తున్న ఆచారం అని, వర్షాకాలంలో మహిళలు వివిధ ఇన్ఫెక్షన్ లకు గురికాకుండా ఉండేందుకు ఆరోగ్యపరంగా గోరింటాకు ఎంతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వప్న, రమ, ప్రవంతి, స్వరూప, కవోష్ణ, కవిత, వర్షిని, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ఎమ్మెల్సీ

**టీ మీడియా, జూలై 3,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలివాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సభను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**టీ మీడియా ,జులై 3, వరంగల్ బ్యూరో :**
జూలై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగనున్న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మండలం %ంద% పట్టణం,నడికూడ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చీట్ల సత్యనారాయణ,రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మోత్కూరి ధర్మారావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జూలై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగనున్న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.

# క్లోక్‌రూంలో భక్తుల బ్యాగుల చోరీ

- సీసీ ఫుటేజీలో తేలినా రాజీకి యత్నాలు

**టి మీడియా, జూలై 3,విజయవాడ :**




దుర్గగుడిలో సామగ్రి దాచుకునే క్లోక్‌రూం విషయంలో అధికారులు మరింత కఠినంగా ఉండాలని ఈ చోరీ ద్వారా అర్థమవుతోంది. రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద ఆలయం. రూ.100 కోట్లకు పైగా ఆదాయం వస్తోంది. ఇలాంటి ఆలయంలో ఇంత దారుణంగా క్లోక్‌రూంలో పెట్టిన బ్యాగ్‌లను తరచూ ఎత్తుకుపోవడం ఏంటి? తాజా ఘటనలపై సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలించగా పక్కా ప్రణాళికతో కొందరు ఏకమై భక్తులను లూటీ చేస్తున్నట్టు అర్థమవుతోంది.ఉదయం 11.25: దుర్గగుడిలోని కనకదుర్గానగర్ క్లోక్‌రూంలో సోమవారం ఉదయం నెల్లూరువాసి పాలోజి వంశీకృష్ణ తన బ్యాగ్ ఉంచాడు. దానిలో బీమా పత్రాలు, రూ.5 వేలు, ఖరీదైన చరవాణి, పవర్ బ్యాంక్, కొన్ని వస్తువులు ఉంచాడు.ఉదయం 11.30కి ఓ వ్యక్తి నేరుగా క్లోక్‌రూం వద్దకు వచ్చి, దర్జాగా భక్తుల బ్యాగ్‌లు ఉంచిన క్లోక్‌రూం లోపలికి వెళ్లాడు. వంశీకృష్ణ బ్యాగ్‌ను ర్యాక్‌లో నుంచి తీసుకున్నాడు. క్లోక్‌రూం ఎంట్రీ వద్ద కూర్చున్న వ్యక్తికి టోకెన్ చూపించి బ్యాగ్‌ను భుజానేసుకుని వెళ్లిపోయాడు.

### నిమిషాల్లోనే దర్జాగా కాజేస్తున్నారు

సీసీ కెమెరా ఫుటేజీలో వంశీకృష్ణ బ్యాగ్ పెట్టేందుకు క్లోక్‌రూం వద్దకు రావడం, తన జేబులోని ఫోన్, డబ్బులు బ్యాగ్‌లో పెడుతుండగా అతని వెనుకే కొద్దిదూరంలో దొంగ నిలబడి ఉన్నాడు. బ్యాగ్‌ను క్లోక్‌రూం సిబ్బంది ర్యాక్‌లో పెడుతుండగా ఎక్కడ పెడుతున్నారనేది గమనించాడు.వంశీకృష్ణ బ్యాగ్ పెట్టి మెట్ల దారిలో దర్శనానికి వెళ్లగానే ఐదు నిమిషాల్లోనే ఆ వ్యక్తి నేరుగా వచ్చి బ్యాగ్‌ను ర్యాక్ నుంచి తీసుకున్నాడు.క్లోక్‌రూం సిబ్బంది వంశీకృష్ణ బ్యాగ్ తీసుకుని టోకెన్ ఇచ్చారు. ఆ టోకెన్‌పై పెన్నుతో 0.3/1 నంబర్ వేశారు. అదే నంబరు బ్యాగ్‌పైనా రాశారు. అలాంటప్పుడు అదే నంబరు ఉన్న టోకెన్‌ను బ్యాగ్ ఎత్తుకెళ్లిన వ్యక్తి ఎలా తెచ్చాడు. ఆ నంబరు అతనికెలా తెలిసింది. పైగా టోకెన్లపై పెన్నుతో నంబర్లు రాసివ్వడం ఏంటి?భక్తుల బ్యాగ్‌లను కౌంటర్‌లో సిబ్బంది తీసుకుని క్లోక్‌రూంలోని ర్యాక్‌లలో, నేలపై పెడుతున్నారు. వాటిని టోకెన్ చూపించగానే సిబ్బందే తెచ్చివ్వాలి. కానీ నేరుగా భక్తులే వచ్చి తీసుకునే అవకాశం ఇవ్వడమేంటి.?

### విషయం బయటకు రాకుండా రాజీ యత్నాలు

తాజాగా చోరీపై సీసీ ఫుటేజీ, రావడంతో వ్యవహారం ఎక్కడ బయటకొస్తుందోనని రాజీ ప్రయత్నాలు ఆరంభించారు. బాధితుడు వంశీకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేయగా దానిని వెనక్కి తీసుకోమని చెప్పి అతనికి పరిహారం ఇస్తామని బుధవారం పిలిపించారు. రూ.30 వేలు, ఒక పాత మొబైల్ ఫోన్‌ను ఇచ్చి రాజీ చేసుకున్నారు.పైగా క్లోక్‌రూం నిర్వాహకుల వద్ద పాత మొబైల్ ఫోన్లు ఎక్కడివి? సీసీ కెమెరాలో స్పష్టంగా కనిపిస్తున్న నిందితుడిని పట్టుకోకుండా బేరాలు చేసి చేతులు దులిపేసుకోవడం చూస్తే సందేహాలు వెల్లువెత్తుతున్నాయి.



## రిఫ్రిజిరేటర్ పేలి భారీ అగ్ని ప్రమాదం

- ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్న పోలీసులు

**టి మీడియా, జూలై 3,హైదరాబాద్ బ్యూరో:**
సనత్‌నగర్ రాజరాజేశ్వరి నగర్?లో రిఫ్రిజిరేటర్? పేలి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. గురువారం ఉదయం సత్యనారాయణ ఇంట్లో ఫ్రిజ్? పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సామగ్రి మొత్తం పూర్తిగా దగ్ధమయ్యాయి. అక్కడే ఉంటున్న టీ స్టాల్ వ్యాపారి రవి, అతని భార్య మాధవి బయటకు వెళ్లినప్పుడు పదేళ్ల కుమారుడు ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. మంటలు వ్యాపించకుండా తలుపులు మూసి బయటకు పరుగులు తీసి బాలుడు పొరుగువారికి చెప్పిన తర్వాత తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పాడుస్థానికుల సమాచారంతో హైడ్రా, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బాధిత కుటుంబానికి రూ.50 వేలు వ్యక్తిగత సాయం అందించారు. సకాలంలో స్పందించి బయటపడిన బాలుడిని అందరూ అభినందించారు.



## శ్రీవాణి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా ,జులై 3, వరంగల్ బ్యూరో:**
హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామం శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు.గత మూడు రోజుల క్రితం బాలికల వసతి గృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి మృతి గల కారణాలను పాఠశాల ఉపాధ్యాయులను నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... అనుకోని సంఘటన జరగడం బాధాకరమని,పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి లోపాలని గుర్తించి ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ, ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారులి. వారితోపాటు పట్టణ కాంగ్రెస్ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు పై అవగాహన

**టీ మీడియా, జూలై 3, మేడ్చల్:**




దుండిగల్ మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు గండి మైసమ్మ దుండిగల్ మండల పరిధిలో పనిచేసే బిఎల్‌ఓ లకు ఓటర్ నమోదు కార్యక్రమం పైన అవగాహన కార్యక్రమం, ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది, ఫారం -6, ఫారం 6ఏ , ఫారం- 7, ఫారం 8, ,%ండ% 8ఏ లను బిఎల్‌ఓ యాప్ నందు ఏ విధంగా నమోదు చేయాలి వెరిఫై చేయాలి, అదేవిధంగా 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి ఓటు నమోదు తప్పనిసరిగా చేయాలని తెలియ చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమాలు జులై 3 నుండి జూలై 17 వరకు జరుగుతాయని కుత్బుల్లాపూర్ ఇ ఆర్‌ఓ నరసింహులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ' ఏ ఈ ఆర్ ఓలు గండి మైసమ్మ తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ , కొంపల్లి కమిషనర్ కృష్ణారెడ్డి , ఎలక్షన్ ట్రైనర్ మల్లికార్జున్ , బి ఎల్ వో లు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

- సొంటిరెడ్డి పున్నారెడ్డి

**టీ మీడియా, జులై 3, మేడ్చల్:**



అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే" నిర్వహించుకొని ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు జ్యూట్ బ్యాగులను డిస్ట్రిబ్యూట్ చేశారు ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కళ్ళు కూడా మార్కెట్ కి వెళ్లేటప్పుడు జ్యూట్ బ్యాగులు తీసుకొని వెళ్ళాలని అన్నారు ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణానికి కలిగే హాని గురించి అవగాహన కల్పించడానికి, ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని తగ్గించాలని తెలియజేశారు

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభానికి చర్యలు

- డిసిహెచ్ డాక్టర్ శ్రీధర్


**టీ మీడియా, జులై 3,ధర్మారం:**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) భవనం ప్రారంభోత్సవానికి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య విధాన పరిషత్ సమన్వయకర్త డాక్టర్ శ్రీధర్ వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీహెచ్‌సీ భవనం నిర్మాణం కోసం రూ.5.75 కోట్లు నిధులు మంజూరు కాగా 2023- జనవరిలో భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది.ఈ క్రమంలో ఇటీవల భవనం పూర్తి కాగా 'సీహెహెచ్‌సీ భవనం ప్రారంభం ఎప్పుడో' అనే శీర్షిక 'నమస్తేతెలంగాణ' జూన్ 18న ప్రత్యేక కథనం ప్రచురించింది. ఈ కథనానికి స్పందించి రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా వైద్య విధాన పరిషత్ సమన్వయకర్త డాక్టర్ శ్రీధర్ గురువారం నంది మేడారం లోని సిహెచ్సి భవనం ను పరిశీలించారు. భవనంలో పూర్తి చేసిన పనులను ఆయన పరిశీలించారు.అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనం పనులు చివరి దశలో ఉన్నాయని ఆయన వివరించారు. మిగిలిపోయిన పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ అంగీకరించాలని ఈ పనులు పూర్తి కాగానే భవనం ను వైద్య విధాన పరిషత్ ఆధీనంలోకి తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ భవనం పూర్తయిన క్రమంలో త్వరలో ప్రారంభానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ హెల్త్ సెంటర్ కి ఇప్పటికే డాక్టర్లు, వైద్య సిబ్బందిని కేటాయించిన నేపథ్యంలో వారిని ప్రస్తుతం జిల్లా వైద్య విధాన పరిషత్ సేవలకు వినియోగించుకుంటున్నట్లు ఆయన తెలిపారు.దవాఖానలో అవసరమైన వైద్య సామగ్రి కేటాయింపు కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కు నివేదించామని అట్టి సామాగ్రి రాగానే దవాఖాన ప్రారంభానికి చర్యలు తీసుకొని ప్రజలకు వైద్య సేవలు అందడానికి సన్నాహాలు చేస్తున్నట్లు డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ప్రస్తుతం గైనిక్, పీడియాట్రిక్, అనస్తియా డాక్టర్లు ఈ దవాఖానలో అందుబాటులో ఉంటారని ఆయన వివరించారు. 24 గంటల పాటు ప్రసూతి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దవాఖానకు ప్రత్యేకంగా హెచ్‌ఆర్ ను కేటాయిస్తామని ఆయన తెలిపారు. డాక్టర్ శ్రీధర్ వెంట స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత, సిబ్బంది ఉన్నారు.

## నర్సయ్యను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నేతలు

**టీ మీడియా ,జూలై 3 , వరంగల్ బ్యూరో:**



హనుమకొండ టివి5 కెమెరామెన్ (విలేఖరి )మాడ నర్సయ్య ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్ )హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్,ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ గురువారం రోజున ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల హనుమకొండ పట్టణంలో ప్రమాదవశాత్తు గాయపడి చేయి విరగడంతో గార్డియన్ హాస్పిటల్ లో శస్త్ర చికిత్స చేయించుకుని హనుమకొండ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న మాడ నర్సయ్య త్వరగా కోలుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ నేతలు ఆశా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దాదాపు ఐదుగురు జర్నలిస్టులు ఆకస్మికంగా మృతి చెందడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మరికొందరు వర్కింగ్ జర్నలిస్టులు తమ విధి నిర్వహణలో ఇలా గాయాలపాలు అవుతున్నారని వీరికి ప్రైవేటు ఆసుపత్రిలో హెల్త్ కార్డులు పనిచేయకపోవడంతో సొంతంగా డబ్బులు పెట్టుకుంటున్నారని చాలామంది ఆర్థిక స్థోమత లేని జర్నలిస్టులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి ప్రభుత్వం వెంటనే మరణించిన జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవాలని అలాగే హెల్త్ కార్డులు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# బాలల హక్కులు పరిరక్షించేందుకు కృషి

- కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి

**టీ మీడియా, జులై 3, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా బాలల హక్కులు పరిరక్షించేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్చైర్మన్కొత్త కోటసీతాదయాకర్రెడ్డి సూచించారు. గురువారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, మరిపల్లి చందన, బి. అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్ కుమార్ సభ్యులతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించి బాలల హక్కుల పరిరక్షణ విధివిధానాలను పరిశీలించారు. శ్రీరంగాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని, వనపర్తి పట్టణంలో బాల సంరక్షణ కేంద్రాన్ని, బాలికల ఉన్నత పాఠశాలను కమిషన్ సభ్యులు తనిఖీ చేశారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో బాలల హక్కుల పరిరక్షణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి ఆరు సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు పౌష్టికాహారం అందించి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ పై ఉందన్నారు.




పిల్లల ఆరోగ్యం తో పాటు విద్యా, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికుల నిర్మూలన, అత్యాచారాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని సూచించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో వయస్సుకు తగ్గ బరువు ఎత్తు లేని పిల్లలను ఎన్.ఆర్.సి కేంద్రానికి అంగన్వాడి కార్యకర్తలు 102 వాహనం ద్వారా తీసుకువచ్చి వారం రోజులు ఉంచి వైద్యం, పౌష్టికాహారం అందించి ఆరోగ్యవంతులను చేసే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ మార్కులు పొందిన అనాథ పిల్లలకు మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డి.సి.పి.ఓ రాంబాబు, కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, మరిపల్లి చందన, బి. అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్ కుమార్, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ సభ్యులు



## అమ్మవారి కృపా కటాక్షాలుఅందరి పై ఉండాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, జులై 3,మేడ్చల్:**

గాజుల రామారం డివిజన్ 125 షిరిడి హిల్స్ లో వారాహి అనుగ్రహ పీఠం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హర్షిత్ మహారాజ్ గురూజీ పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ వారాహి అమ్మవారి ఆషాడ గుప్త నవరాత్రుల వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మహిమాన్విత అమ్మవారైన వారాహి అమ్మవారి కృపా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో షిర్డీ హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య, కోశాధికారి బాల కిషన్, కాలనీ వాసులు ప్రభాకర్ రావు, యశస్వి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, తెలంగాణ సాయి, సుంకరి చందు, చిన్నా చౌదరి, కరుణాకర్ రాజు, ప్రసాద్, మహేష్, శివా నాయక్, జునైద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## తడి, పొడి చెత్తను వేరుగా అందించాలి

- డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి

**టీ మీడియా, జులై 3,రామగుండం:**

తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి సూచించారు. స్థానిక రాంనగర్ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఐఈసీ ప్రచారంలో భాగంగా పోస్టర్, స్టిక్కర్లను విడుదల చేశారు. కుక్క కాటు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రజలకు అవగాహన కోసం ఇంటింటికి అంటించారు.తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆటోనగర్ వరకు రాజీవ్ రహదారి వెంట ఉన్న చెట్లు, ముళ్ల పొదలను తొలగించారు. పాత మునిసిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న వాటర్ ట్యాంక్ పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ వార్డు అధికారులతోపాటు శానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి, కిరణ్, సీఓలు ప్రియదర్శిని, శమంతకమణి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మధుకర్, ఎంఈఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దారి మైసమ్మ వేడుకలు

**టీ మీడియా, జులై 3, ఓదెల :**



పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో దారి మైసమ్మ ఉత్సవాలను ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆటో యజమానులందరూ దారి మైసమ్మ ఆలయం వరకు ఆటోలతో ర్యాలీగా వెళ్లి అక్కడ మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.రోడ్డుపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చల్లంగా చూడాలని వేడుకున్నారు. పొత్కపల్లి నుండి సుల్తానాబాద్ కు వెళ్లే దారి, పొత్కపల్లి టూ కాల్వ శ్రీరాంపూర్ వెళ్లే దారి, గుంపుల-రూపు నారాయణపేట దారులలో ఘనంగా దారి మైసమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారుతీ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రంగు ఆనంద్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ శివరాజ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మోయిన్, క్యాషర్ అన్నం సతీష్, సంయుక్త కార్యదర్శి యాకూబ్ పాషా, ప్రచార కార్యదర్శి యూసుఫ్, మారుతి ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ నమస్కారం

సమాజ శ్రేయస్సు లక్ష్యం గా పని,జర్నలిజం వృత్తి గా స్వీకరించిన వారి పట్లకూడా,జర్నలిజం ముసుగు వేసుకొన్న వారి తో సమంగా పాలకులు చూడటం ను వ్యతిరేకిస్తూ...

కేంద్ర ప్రభుత్వ 2021 గైడ్ లైన్స్ కి అనుగుణంగా నడుస్తున్న డిజిటల్ మీడియా (ఆన్ లైన్ మీడియా )కి రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపు,2023 లో ప్రెస్ కౌన్సిల్ అమోదించిన విధంగాఅక్రిడేషన్లు ఇవ్వాలి.అని, అందులోభాగంగాకేంద్రప్రభుత్వం లాగాసమాచార శాఖ వెబ్ సైట్ లో డిజిటల్ మీడియా కాలం చేర్చాలని...

ఇప్పటికే తెలుగు రాష్ట్రాలలో ఉన్న జర్నలిస్టు హెల్త్ కార్డులు అప్డేట్ అయినవి ఆన్ లైన్ లో డౌన్లోడ్ కాక, నెట్ వర్క్ అస్పత్రు ల్లో వైద్యం అందని దుస్థితి నివారించాలని కోరుతూ..జిల్లాలు వారీగా కల్సి వచ్చే వృత్తి దారులు,ఇతరులను కలిపుకొని దశలవారి కార్యక్రమం రూపొందించాలనీ టి మీడియా (డిజిటల్) గా నిర్ణయం చేసాం.కార్యాచరణ లో పాల్గొన్న ఆసక్తి ఉన్నవారు. 8919710365 మీ వివరాలు పంపగలరు.

NAME:

ADRESS:

MEDIA NAME& LINK:

WATSP NUMBER:

**గమనిక :**ఎటువంటి ఆధార్ నెంబర్ లు,ఓటీపీ లు అవసరం లేదు.వివరాలుపంపినఅందరితో చర్చ చేసి కార్యాచరణ తయారుచేయడం ఉంటుంది.

## రాజీవ్ గృహకల్ప అభివృద్ధికి పనిచేయాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, జులై 3, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద బాచుపల్లి 2 బి.హెచ్.కే - 7వ బ్లాక్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప లోని లబ్ధిదారుల సమస్యలు, బాగోగులను తెలుసుకుంటూ ఐకమత్యంతో రాజీవ్ గృహకల్పను అభివృద్ధి చేసుకునే విధంగా నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు. రాజీవ్ గృహకల్పలో సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గ సభ్యులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు దుర్గాప్రసాద్, ముఖ్య సలహాదారులు మద్దెల సత్యనారాయణ, సలహాదారులు భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి సత్యవతి, కోశాధికారి మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, సంయుక్త కార్యదర్శి రామారావు, ఉపాధ్యక్షులు సజ్జు, కార్యనిర్వా కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**టీ మీడియా, జులై 3, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ఆరోగ్యశాఖ హెల్త్ డిస్పెన్సరీ ప్రారంభించడం జరిగింది.అందులో భాగంగా రోజు న్యాయవాదులకు కోర్టు స్టాఫ్కు 9:30 గంటల నుంచి 1 గంటల వరకు వైద్య సేవలు అందిస్తున్నరు అని బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డి. కిరణ్ అన్నారు.కావున కోర్టు స్టాఫ్, న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బీపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఎంతో మేలు జరుగుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డి. కిరణ్ కుమార్, వైద్యాధికారి డా తార శశాంక్ , ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.



## సీతా దయాకర్ రెడ్డిని సన్మానించిన సాహితీ కళా వేదిక ప్రతినిధులు

**టీ మీడియా, జులై 3, వనపర్తి బ్యూరో :**

ఉత్తమ ప్రజా ప్రతినిధిగా ఉమ్మడి పాలమూరు జిల్లాకు విశిష్టమైన సేవలు అందించిన నాయకురాలు సీతా దయాకర్ రెడ్డి అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ గా వనపర్తి పట్టణంలో గురువారం జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో పాల్గొనడా నికి వచ్చిన ఆమెను కళా వేదిక ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఆమె అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈనాటి కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ గని,ఆర్ డి ఎస్ సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్,కవి జనజ్వాల,గంధం నాగరాజు,యుగంధర్,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

## బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం

**టీ మీడియా, జూన్ 3,మరికల్ :**



మరికల్ మండల కేంద్రంలోని మంగలోని వంపు దగ్గర బ్రిడ్జి నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ నాయకుడు సూర్య మోహన్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల వినతిమేరకు ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి నాయి బ్రాహ్మణుల స్మశాన వాటికకు వెళ్లేందుకు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎస్డీఎఫ్ నిధులు మంజూరు చేయడంతో బ్రిడ్జి పనులను ప్రారంభించినట్లు తెలిపారు.స్మశాన వాటికకు వెళ్లాలంటే మురుగునీటిలో వెళ్లే దుస్థితి ఉండేదని పేర్కొన్నారు. మరికల్ మండలంలోని పసుపుల ప్రాథమిక పాఠశాలను ఆయన పరిశీలించారు. పాఠశాలకు మిగిలిన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు కూడా వెంటనే ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు మంగలి రఘు, చెన్నయ్య, రామకృష్ణారెడ్డి, పెంట మీద రఘు, శివ కుమార్, బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు గోపాల్, వెంకట్ రాములు, శ్రీకాంత్, శివ, బిసన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకై పుర కమిషనర్ కి వినతి పత్రం

**టీ మీడియా, జూన్ 3, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభమైన తర్వాత రద్దీని దృష్టిలో ఉంచుకొని పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం రైల్వే బ్రిడ్జి ఫ్లైఓవర్ నుండి విటల్ నగర్ వరకు రోడ్డును వెడల్పు చేయాలని, సర్వీస్ రోడ్డును ఇరువైపులా పొడిగించాలని, వంతెన పైన లైటింగ్ త్వరగా ఏర్పాటు చేయాలని,శ్రీనివాస గార్డెన్ నుండి కురుమ పల్లి అండర్ బ్రిడ్జి వరకు ఇరువైపుల వైట్ లైన్స్ ఏర్పాటు చేయాలని వివేకన్న యువసేన ఆధ్వర్యంలో గురువారం పుర కమిషనర్ రాజుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కనుకుంట్ల మల్లేష్, వేల్పుల సత్యనారాయణ,మహంకాళి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## హామీలకు కాంగ్రెస్ తిలోదకాలు

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, జులై 3, వనపర్తి బ్యూరో :**



మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో బి.ఆర్.ఎస్ శ్రేణులు పర్యటించారు.ప్రజలను కలసి వారి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని అన్నారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉంగ్లం. తిరుమల్,పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి మాట్లాడుతూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హయాంలో పాత పట్టణం అన్ని హంగులతో సుందరంగా కొత్త పట్టణంగా ఏర్పడ్డదని,మంచినీటి సరఫరా లేక నానా అవస్థలు పడుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మాజీ కౌన్సిలర్స్ బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,గులాం ఖాదర్ ఖాన్,ఇమ్రాన్,జోహెబ్ హుస్సేన్మురళీ సాగర్, ప్యాట. తిరుపతయ్య,మొగులాలి,పట్టణ నాయకులు సూర్యవంశం. గిరి,మంద రాము, డ్యానియల్ , రామకృష్ణ, బాలరాజు,రామస్వామి, ఎ.కె.పాషా,బెంగాలీ.రఘు, అనాపటి.రాము, తోట.శ్రీను, జానకి రామ్ తదితరులు ఉన్నారు.

**దశదిన కర్మ కార్యక్రమంలో**

వనపర్తి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ మాతృమూర్తి కీ"శే" కాగితాల బాలమ్మ దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి నివాళులు అర్పించిన పాల్గొన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**అభివృద్ధి నిరంజన్ రెడ్డి కే సాధ్యం**

ఉమ్మడి పెబ్బేరు మండలంలో బి.ఆర్.ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వములో పెబ్బేరు మండలం యాపర్ల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు 36 మంది ,తిప్పయి పల్లె నుండి 4 కాంగ్రెస్ పార్టీ నుండి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.వారికి గౌరవ నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రైతు సంఘం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాజీ రైతు సంఘం అధ్యక్షుడు మద్దిలేటి,ఖాతాల్,మౌలాలి,భాస్కర్, గుజ్జుల. వెంకటేష్, కావాలి శ్రీను,వెంకట్ రెడ్డి,ప్రవీణ్,జి.శివ,ఈశ్వర్,గిరినంద రెడ్డి, బీచ్చుపల్లి, లక్ష్మణ్,ధర్మేంద్ర, బ్బుచన్న, మన్యం కొండ, రాఘవేంద్ర, నరేందర్ రెడ్డి,గోకారి,రవీందర్ గౌడ్,గొల్ల.గట్టన్న,ఈరపోగు నరసింహ,తదితరులు ఉన్నారు.వీరంతా మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,డాక్టర్.ఆనంద్,బీసన్న,అలిపిర్ ఆధ్వర్యములో పార్టీలో చేరారు. కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు వనం.రాములు, కర్రేస్వామి,సత్యారెడ్డి,దిలీప్ రెడ్డి,పెద్దింటి.వెంకటేష్,ఈశ్వర్,జనధం నాయుడు,రాజశేఖర్, ఎల్లారెడ్డి,వేణు బాబు, వడ్డే.రమేష్,శేఖర్ గౌడ్,మన్యం,సాయి రెడ్డి,గోవిందు నాయుడు, బాలస్వామి,జూదం.వెంకటేష్,సొప్పరి.బీచ్చుపల్లి,అంజి, వసంత్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**టీ మీడియా, జూన్ 3,పాలకుర్తి :**



ప్రతీ విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చూడాలని, పేద ప్రజలకు మెరుగైన వైద్య అందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. పాలకుర్తి మండలం లోని పలు ప్రభుత్వ పాఠశాలు, పుట్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం సందర్శించారు. పాఠశాలల్లో ప్రతీ విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను పెంచాలని, అలాగే బీపీ, షుగర్ ఇతర వ్యాధుల కోసం వస్తున్నటువంటి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయాలని చెప్పారు. మండలంలోని కొత్తపెల్లి, రామారావు పల్లి, పుట్నూరు, కేజీబీవీ, జయ్యారం, కన్నల జిల్లా పరిషత్ పాఠశాలలను సైతం ఆయన సందర్శించారు.మండలంలోని అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరగాలని 400 నుంచి 600 చదరపు గజాల లోపు ఇంటి నిర్మాణం ఉండాలని అధికారులను ఆదేశించారు.పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో రామ్మోహన చారి, మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, మండల విద్యాధికారిని విమల, హౌసింగ్ డిఈ దస్తగిరి, ఎంపీవో సుదర్శన్, వైద్యాధికారులు సాయి సూర్య, మారుతి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని డి స్వరూప, పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అందుల పాఠశాలలో వెంకటేష్ జన్మదిన వేడుకలు

**టీ మీడియా, జూలై 3, మంచిర్యాల బ్యూరో:**




సింగరేణి లో ఉద్యోగం చేస్తు కాలి సమయంలో సామాజిక సేవలు అందిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్న వెంకటేష్ గారి జన్మదిన వేడుకలు,కులమతాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు అతిథంగా,ప్రతి ఒక్కరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నఅందరివాడు వెంకటేష్ని గౌరవప్రదంగా ఆహ్వానించి, సందర్భంగా అందులపాఠశాలలో ఘనంగా ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు,వెంకటేష్ కి జన్మదినశుభాకాంక్షలు తెలియజేస్తూ,ఆయనకు దీర్ఘాయుష్షు, ఆ దేవుడి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుందాం. ఆర్కే 7 ఏ కుటుంబ సభ్యులు

## తారు రోడ్ల నిర్మాణానికి రూ.15.20 కోట్లనిధులు

**టీ మీడియా, జూన్ 3,వరంగల్ బ్యూరో :**



జిల్లా నర్సంపేట డివిజన్లోని పలు గ్రామాల్లో తారు రోడ్ల నిర్మాణానికి రూ.15.20 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు నియోజకవర్గం లోని పలు గ్రామాలలో రోడ్డు నిర్మాణ పనులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపనలు చేశారు. మహేశ్వరం నుంచి కోనాపురం రోడ్డుపై గురిజాల వద్ద 3.20 కోట్లు గురిజాల నుంచి కోనాపురం వరకు రూ.3.10 కోట్లు.. ఎన్ హెచ్ 365 రోడ్డు నుండి అడ్డబాట తండా వరకు కోటి రూపాయలతో బీటీ రోడ్డు, ఆర్ అండ్ బీ రోడ్డు నుండి చింతగడ్డ తండా వరకు రూ.60 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు,ఇటికాలపల్లి ఎన్ హెచ్ 365 రోడ్డు నుండి మేడిపల్లి వరకు రూ.6 కోట్లుఅలాగే నల్లబెల్లి మండలం లోని రుద్రగూడెం గ్రామం నుండి గుండ్లపహాడ్ వయా గాంధీ నగర్ వరకు రూ.90 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు దొంతి శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్ అండ్ బీఈఈ ఇజ్జగిరి,డీఈ శ్రీకాంత్ రెడ్డి, ఏఈ రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌ఫోర్స్ రన్‌వే విక్రయం

- తల్లీకొడుకుల ఘరానా మోసం!
- 28 ఏళ్ల తర్వాత వెలుగులోకి



**టీ మీడియా, జూన్ 3,ఫిరోజ్?పుర్? :** భారత వైమానిక దళానికి చెందిన రన్?వే భూమిని అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించారు ఓ తల్లీకొడుకు. ఈ ఘటన పంజాబ్?లోని ఫిరోజ్?పుర్?లో జరగగా, దాదాపు 28సంవత్సరాల తర్వాత బయటపడింది. నిందితులను దుమానీ వాలా గ్రామానికి చెందిన ఉషా అన్సల్, నవీన్? చాంద్ అన్సల్?గా గుర్తించారు. ప్రస్తుతం దిల్లీలో ఉంటున్న వీరిపై పంజాబ్?లోని కల్?గఢీ పోలీస్ స్టేషన్?లో కేసు నమోదైంది.

**అసలేం జరిగిందంటే...**

తల్లీకొడుకు కలిసి ఫత్తూ వాలా గ్రామంలో ఉన్న భారత వైమానిక దళానికి చెందిన చారిత్రక అడ్వాన్స్?డ్? ల్యాండింగ్ గ్రౌండ్?కు నకిలీ పత్రాలు సృష్టించి ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించారు. రెవెన్యూ శాఖలోని దిగువ స్థాయి ఉద్యోగుల సాయంతో 1997లో దానిని అమ్మారు. వీరు విక్రయించిన ఐఏఎఫ్? రన్?వేను 1962, 1965, 1971 సమయాల్లో వినియోగించారు. దీనిపై మాజీ రెవెన్యూ అధికారి నిషాన్ సింగ్? ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.ఆ తర్వాత 2021లో హల్వాడా ఎయిర్?ఫోర్స్ స్టేషన్? ఈ విషయంపై విచారణ చేపట్టాలని ఫిరోజ్?పుర్ డిప్యూటీ కమిషనర్?ను ఆదేశించింది. దీంతో ఎలాంటి ఫలితం లేకపోవడంతో పంజాబ్?, హరియాణా హైకోర్టును ఆశ్రయించారు నిషాన్ సింగ్. వాస్తవానికి ఈ స్థలం యజమాని మదన్? మోహన్ లాల్ 1991లో మరణించారు. కానీ 1997లో విక్రయం జరిగినట్లు ఆయన తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ముక్తియార్ సింగ్, జాగీర్ సింగ్, సుర్జిత్ కౌర్, మంజీత్ కౌర్, దారా సింగ్, రమేశ్ కాంత్, రాకేశ్ కాంత్ పేరిట విక్రయం జరిగినా వారికి భూమి బదిలీ కాలేదని చెప్పారు.947కు ముందే ఈ భూమి అసలు యజమాని దిల్లీకి వలస వెళ్లారు. ఆ తర్వాత ఇక్కడ రెవెన్యూ అధికారులు నకిలీ పత్రాలు సృష్టించి 1997లో ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించారు. లంచాలు తీసుకుని రెవెన్యూ అధికారులు ఇన్ని రోజులు ఈ విషయాన్ని కప్పిపెట్టారు. హైకోర్టు ఆదేశాలతో విజిలెన్స్ డైరెక్టర్ విచారణ చేపట్టడంతో అసలు విషయం బయటకు వచ్చింది."(నిషాన్ సింగ్, ఫిర్యాదుదారుడు)

అనంతరం కోర్టు ఆదేశాల మేరకు డీసీపీ మూడు పేజీలతో కూడిన నివేదికను సమర్పించారు. 1958-59 రెవెన్యూ రికార్డుల ప్రకారం ఈ భూమి ఇప్పటికీ వైమానిక దళం ఆధీనంలోనే ఉందని చెప్పారు. డీసీపీ నివేదికతో సంతృప్తి చెందని నిషాన్ సింగ్?, అనేక కీలక విషయాలను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారంటూ మరో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో జిల్లా అధికారులు 2025 మేలో విచారణ చేపట్టారు. అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసిన భూమిని తిరిగి రక్షణ శాఖకు అప్పగించారని జూన్? 20న అధికారులు నివేదిక ఇచ్చారు.

# పైరసీ వల్ల రూ.3700 కోట్ల నష్టం

**అంతా ఆ ఒక్కడి వల్లే**

**టి మీడియా, జూలై 3,హైదరాబాద్ బ్యూరో:**



ఆంధ్రప్రదేశ్కు చెందిన కిరణ్ అనే వ్యక్తి కొత్తగా విడుదలైన సినిమాలను పైరసీ చేస్తున్నట్లు గుర్తించిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అతడిని రెండు రోజుల కింద అదుపులోకి తీసుకున్నారు. అతడినికి అప్పట్నుంచి పోలీసులు విచారిస్తున్నారు. ఈ విచారణలో కీలక అంశాలు వెల్లడయ్యాయి. నిందితుడు కిరణ్ 2019 నుంచి సినిమాలు పైరసీ చేస్తున్నట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. అప్పట్నుంచి ఇప్పటి వరకు మొత్తం 65 సినిమాలను పైరసీ చేసినట్లు విచారణలో తేలింది.థియేటర్లలో ప్రేక్షకుల్లో ఒకడిగా కూర్చొని సినిమా పైరసీ చేస్తాడట. అలా పైరసీ చేసిన కాపీని చేసి మూవీరూల్జ్ , తమిళ్ఎంవికి కు విక్రయిస్తున్నాడు. ఈ పైరసీకి ఒక్కో సినిమాకు రూ. 40 వేల నుంచి గరిష్టంగా రూ. 80 వేలు చెల్లిస్తున్నారు. అది కూడా క్రిప్టో రూపంలో నిదింతుడికి చెల్లింపులు జరిగినట్లు పోలీసులు విచారణలో తేల్చారు.

**రూ.3700 కోట్లు లాస్**

కాగా, కిరణ్ ఒక్కడి వల్ల గతేదాది పరిశ్రమకు ఏకంగా రూ.3700 కోట్ల భారీ నష్టం జరిగిందని ప్రాథమికంగా తెలిసింది. రీసెంట్?గా రిలీజైన 'హాష్ ట్యాగ్', 'సింగిల్' సినిమాలను కూడా కిరణ్ పైరసీ చేసి విక్రయించినట్లు సమాచారం. కాగా, ఫిలించాంబర్?లోని యాంటి పైరసీ సెల్ ప్రతనిధి యర్ర మణీంద్ర బాబు ఫిర్యాదు ఆధారంగా కేసు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. అయితే ప్రస్తుతం కిరణ్? ఏసి టెక్నీషియన్?గా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.